Assembles Of The Living Elohim (1. Tim 3:15) India presents............ ఆచార సాంప్రదాయములకు కాదు, వాక్యానికి విలువ ఇవ్వండి.

Regd. Monthly Newspaper
**Postal Regd. No. H/APM/01/2009-2011**
Valid upto 12/2011
Posted on 30th of Every Month
**Annual Subscription Rs. 50/-**
To :

# సత్యమునకై పోరాటం

**Editor & Publisher :**
**Bro. Isaac E. Kusuma**
**Malikipuram - 533 253**
**E.G. Dist. (A.P.) India.**

**Website** : **www.aotle-india.org**
**E-mail** : **satyamunakaiporatam@gmail.com**
**Office** : **Ph : 98493 85038**

**VOLUME : 13 SIVAN - TAMMUZ 5770 (MAY 2010) PAGES:4 ISSUE 143**

**హెచ్చరిక:- ఈ పత్రిక ఖండితముగా సత్యాన్వేషుల కొరకు మాత్రమే గాని క్రైస్తవ మతశాఖల వారి కొరకు కాదు**

## ప్రధమఫలముల పండుగ (పెంతెకోస్తు) ప్రతీ సం॥రం ఆదివారముననే వచ్చునా?
## లేక ప్రతీ సం॥రం సీవాన్ 6వ తారీఖున వచ్చునా?
## వాక్యం ఏమిచెపుతుంది? యూదుల రబ్బీలు ఎక్కడ తప్పిపోయారు?

| 1వ దినము<br>**యోమ్ రిషోన్**<br>(ఆదివారము) | 2వ దినము<br>**యోమ్ షనీ**<br>(సోమ వారము) | 3వ దినము<br>**యోమ్ ష్లెషీ**<br>(మంగళ వారము) | 4వ దినము<br>**యోమ్ రెవీ**<br>(బుధ వారము) | 5వ దినము<br>**యోమ్ కమిషి**<br>(గురు వారము) | 6వ దినము<br>**యోమ్ పెషి**<br>(శుక్ర వారము) | 7వ దినము<br>**యోమ్ షబ్బాత్**<br>(శనివారము) |
|---|---|---|---|---|---|---|
| నీసాను 13<br>మార్చి 28<br>పస్కా రాత్రి | నీసాను 14<br>మార్చి 29<br>పస్కా పగలు | నీసాను 15<br>మార్చి 30<br>పు॥రొ॥పు॥ 1<br>**కోదేష్ మిక్రా**<br>(పరిశుద్ధ సమాజపుదినము) | నీసాను 16<br>మార్చి 31<br>పు॥రొ॥పు॥ 2 | నీసాను 17<br>ఏప్రిల్ 1<br>పు॥రొ॥పు॥ 3 | నీసాను 18<br>ఏప్రిల్ 2<br>పు॥రొ॥పు॥ 4 | నీసాను 19<br>ఏప్రిల్ 3<br>పు॥రొ॥పు॥ 5<br>**షబ్బాత్**<br>(విశ్రాంతిదినము) |
| నీసాను 20<br>ఏప్రిల్ 4<br>పు॥రొ॥పు॥ 6<br>**ఒమెర్ టెనుఫా**<br>(పనను అల్లాడించు దినము)<br>1 | నీసాను 21<br>ఏప్రిల్ 5<br>పు॥రొ॥పు॥ 7<br>2 | నీసాను 22<br>ఏప్రిల్ 6<br>పు॥రొ॥పు॥ 8<br>3 | నీసాను 23<br>ఏప్రిల్ 7<br>4 | నీసాను 24<br>ఏప్రిల్ 8<br>5 | నీసాను 25<br>ఏప్రిల్ 9<br>6 | నీసాను 26<br>ఏప్రిల్ 10<br>7<br>**1వ వారపు విశ్రాంతిదినము** |
| నీసాను 27<br>ఏప్రిల్ 11<br>8 | నీసాను 28<br>ఏప్రిల్ 12<br>9 | నీసాను 29<br>ఏప్రిల్ 13<br>10 | నీసాను 30<br>ఏప్రిల్ 14<br>11 | జీవ్ 1<br>ఏప్రిల్ 15<br>12 | జీవ్ 2<br>ఏప్రిల్ 16<br>13 | జీవ్ 3<br>ఏప్రిల్ 17<br>14<br>**2వ వారపు విశ్రాంతిదినము** |
| జీవ్ 4<br>ఏప్రిల్ 18<br>15 | జీవ్ 5<br>ఏప్రిల్ 19<br>16 | జీవ్ 6<br>ఏప్రిల్ 20<br>17 | జీవ్ 7<br>ఏప్రిల్ 21<br>18 | జీవ్ 8<br>ఏప్రిల్ 22<br>19 | జీవ్ 9<br>ఏప్రిల్ 23<br>20 | జీవ్ 10<br>ఏప్రిల్ 24<br>21<br>**3వ వారపు విశ్రాంతిదినము** |
| జీవ్ 11<br>ఏప్రిల్ 25<br>22 | జీవ్ 12<br>ఏప్రిల్ 26<br>23 | జీవ్ 13<br>ఏప్రిల్ 27<br>24 | జీవ్ 14<br>ఏప్రిల్ 28<br>25 | జీవ్ 15<br>ఏప్రిల్ 29<br>26 | జీవ్ 16<br>ఏప్రిల్ 30<br>27 | జీవ్ 17<br>మే 1<br>28<br>**4వ వారపు విశ్రాంతిదినము** |
| జీవ్ 18<br>మే 2<br>29 | జీవ్ 19<br>మే 3<br>30 | జీవ్ 20<br>మే 4<br>31 | జీవ్ 21<br>మే 5<br>32 | జీవ్ 22<br>మే 6<br>33 | జీవ్ 23<br>మే 7<br>34 | జీవ్ 24<br>మే 8<br>35<br>**5వ వారపు విశ్రాంతిదినము** |
| జీవ్ 25<br>మే 9<br>36 | జీవ్ 26<br>మే 10<br>37 | జీవ్ 27<br>మే 11<br>38 | జీవ్ 28<br>మే12<br>39 | జీవ్ 29<br>మే 13<br>40 | సీవాన్ 1<br>మే 14<br>41 | సీవాన్ 2<br>మే 15<br>42<br>**6వ వారపు విశ్రాంతిదినము** |
| సీవాన్ 3<br>మే 16<br>43 | సీవాన్ 4<br>మే 17<br>44 | సీవాన్ 5<br>మే 18<br>45 | సీవాన్ 6<br>మే 19<br>46 | సీవాన్ 7<br>మే 20<br>47 | సీవాన్ 8<br>మే 21<br>48 | సీవాన్ 9<br>మే 22<br>49<br>**7వ వారపు విశ్రాంతిదినము** |
| సీవాన్ 10<br>మే 23<br>50<br>**ప్రధమ ఫలముల పండుగ** | | | | | | |

లేవి 23:9. మరియు యావె మోషేకు ఈలాగు సెలవిచ్చెను 10. నీవు ఇశ్రాయేలీయులతో ఇట్లనుము- నేను మీ కిచ్చుచున్న దేశమున మీరు వచ్చి దాని పంటను కోయునప్పుడు మీ మొదటి పంటలో ఒక పనను యాజకుని యొద్దకు తేవలెను. 11.యావె మిమ్మును నంగీకరించునట్లు అతడు యావె సన్నిధిని ఆపనను అల్లాడింపవలెను. **విశ్రాంతిదినమునకు మరుదినమున** యాజకుడు దానిని అల్లాడింపవలెను. 12. మీరు ఆపనను అర్పించు దినమున నిర్దోశమైన ఏడాది పొట్టేళ్ళను యావెకు దహనబలిగా అర్పింపవలెను. 13. దాని నైవేద్యము నూనెతో కలిసిన రెండు పదియవవంతుల గోధుమపిండి అది యావెకు ఇంపైన సువాసనగల హోమము. దాని పానార్పణము ముప్పావు ద్రాక్షారసము. 14.మీరు మీ ఎలోహీంకి అర్పణను తెచ్చువరకు ఆదినమెల్లా మీరు రొట్టెఏమి పేలాలేమి పచ్చని వెన్నులేమి తినకూడదు. ఇది మీ తరతరములకు మీ నివాసస్థలములన్నిటిలో నిత్యమైన కట్టడ. 15.**మీరు విశ్రాంతిదినమునకు మరునాడు మొదలుకొని, అనగా అల్లాడించు పనను మీరు తెచ్చిన దినము మొదలుకొని ఏడు వారములు** లెక్కింపవలెను, లెక్కకు తక్కువ కాకుండా **ఏడువారములు**ండవలెను. 16. **ఏడవ విశ్రాంతిదినము మరుదినము వరకు** మీరు యాబది దినములు లెక్కించి యావెకు క్రొత్తఫలములతో నైవేద్యము అర్పింపవలెను. 17.మీరు మీ నివాసములలోనుండి తూములో రెండేసి పదియవ వంతుల పిండిగల రెండు రొట్టెలను అల్లాడించు అర్పణముగా తేవలెను. వాటిని గోధుమపిండితో చేసి పులియబెట్టి కాల్చవలెను. అవి యావెకు ప్రథమఫలముల అర్పణము. 18.మరియు మీరు ఆరొట్టెలతో నిర్దోషమైన ఏడు ఏడాది మగ గొఱ్ఱెపిల్లలను ఒక కోడెదూడను రెండు పెద్దపొట్టేళ్ళ అర్పింపవలెను. అవి వారి నైవేద్యములతోను పానార్పణముతోను దహనబలియై యావెకు ఇంపైన సువాసనగల హోమమగును. 19.అప్పుడు మీరు మేకలలో ఒక పోతును పాపపరిహారార్థబలిగా అర్పించి రెండు ఏడాది గొఱ్ఱెపిల్లలను సమాధానబలిగా అర్పింపవలెను. 20.యాజకు ప్రథమఫలముల రొట్టెలతో వాటిని ఆరెండు పొట్టేళ్ళను యావె సన్నిధిని అల్లాడింపవలెను. అది యావెకు ప్రతిష్ఠింపబడినవై యాజకునివగును. 21. ఆనాడే మీరు పరిశుద్ధసమాజముగా కూడవలెనని చాటింపవలెను. అందులో మీరు జీవనోపాధియైన ఏపనియు చేయకూడదు. ఇది మీ సమస్థనివాసములలో మీ తరతరములకు నిత్యమైన కట్టడ.

Le 23:5 In the fourteenth <'arba`> <`asar> day of the first <ri'shown> month <chodesh> at even <`ereb> is the LORD'S <Yahweh's> passover <pecach>.
6 And on the fifteenth <chamesh> <`asar> day <yowm> of the same month <chodesh> is the feast <chag> of unleavened bread <matstsah> unto the LORD <Yahweh>: seven <sheba`> days <yowm> ye must eat <'akal> unleavened bread <matstsah>. 7 In the first <ri'shown> day <yowm> ye shall have an holy **<qodesh>** convocation **<miqra'>**: ye shall do <`asah> no servile <`abodah> work <m@la'kah> therein. 8 But ye shall offer <qarab> an offering made by fire <'ishshah> unto the LORD <Yahweh> seven <sheba`> days <yowm>: in the seventh <sh@biy`iy> day <yowm> is an holy **<qodesh>** convocation **<miqra'>**: ye shall do <`asah> no servile <`abodah> work <m@la'kah> therein.
Le 23:15 ¶ And ye shall count <caphar> unto you from the morrow <mochorath> after the sabbath **<shabbath>**, from the day <yowm> that ye brought <bow'> the sheaf <`omer> of the wave offering <t@nuwphah>; seven <sheba`> sabbaths <shabbath> shall be <hayah> complete <tamiym>:
16 Even unto <`ad> the morrow <mochorath> after the seventh <sh@biy`iy> sabbath **<shabbath>** shall ye number <caphar> fifty <chamishshiym> days <yowm>; and ye shall offer <qarab> a new <chadash> meat offering <minchah> unto the LORD <Yahweh>.

పరమతండ్రి ఇశ్రాయేలీయులకు యిచ్చిన పండుగలలో వారముల పండుగ(పెంతెకోస్తు) ఒకటి. ఆయన అన్ని పండుగలకు తేదీలు యిచ్చాడు గాని వారముల పండుగకు తేదీ యివ్వలేదు. దానిని లెక్కించుకోమని చెప్పాడు.

| | | | |
|---|---|---|---|
| 1 | పస్కా | నీసాన్ 14 | లేవీ23:5 |
| 2 | పులియని రొట్టెల పండుగ | నీసాన్ 15-21 | లేవీ23:6-8 |
| 3 | **వారముల పండుగ (పెంతెకోస్తు)** | **తేదీ యివ్వలేదు** | లేవీ23:9-21 |
| 4 | జ్ఞాపకార్ధశృంగధ్వని పండుగ | ఏతనీమ్ 1 | లేవీ23:23-25 |
| 5 | పాపప్రాయశ్చిత్తార్ధదినము | ఏతనీమ్ 10 | లేవీ23:26-32 |
| 6 | పర్ణశాలలపండుగ | ఏతనీమ్ 15-21 | లేవీ23:33-35,39-44 |
| 7 | అంత్యమహాదినము | ఏతనీమ్ 22 | లేవీ23:36+39 |

అయితే దానిని ఎలా లెక్కించాలి? అంటే, లేవీ 23:15, మీరు **విశ్రాంతిదినమునకు** (షబ్బాత్) మరునాడు మొదలుకొని, అనగా అల్లాడించుపనను మీరు తెచ్చిన దినము మొదలుకొని **ఏడు వారములు** లెక్కింపవలెను. చాలా మంది బోధకులు, యూదుల రబ్బీలు చేస్తున్న పొరపాటు, తప్పుడు వాఖ్యానం ఏమిటంటే పస్కాపులియని రొట్టెల పండుగలో మూడు విశ్రాంతిదినములు ఉన్నవని: 1.పులియని రొట్టెల పండుగ మొదటిదినము . 2.వారములో వచ్చే విశ్రాంతిదినము 3.పులియని రొట్టెలపండుగ ఆఖరిదినం అని అంటున్నారు. అందుకే చాలామంది బోధకులు, రబ్బీలు నీసాను 14 పస్కా అయిపోగానే 15వతేదీ పులియనిరొట్టెలపండుగ మొదటి దినము షబ్బాత్ (విశ్రాంతిదినము)అనుకొని వారములపండుగకు (పెంతెకోస్తు) లెక్కలు కదుతున్నారు. దానితో 50వ రోజు సీవాన్ 6కి వచ్చేస్తుంది. దీనికి తోడు యెహోషువ 5:11,12 వచనాలు తీసుకొని అక్కడ ఒక కథ అల్లుతున్నారు. యాషారు గ్రంథంలో వ్రాయబడి ఉందని ఇంకో కథ అల్లుతున్నారు. అవి అన్ని వాక్యంలో చూద్దాం వారము అనే మాటకు weekend అని మాత్రమే మనం అర్థంచేసుకోవాలి. ఇశ్రాయేలీయులు 7రోజులను వారము weekend అనేవారు.

| 1వ దినము | 2వ దినము | 3వ దినము | 4వ దినము | 5వ దినము | 6వ దినము | 7వ దినము |
|---|---|---|---|---|---|---|
| **యోమ్ రిషోన్** | **యోమ్ షనీ** | **యోమ్ ష్లిషీ** | **యోమ్ రెవీ** | **యోమ్ కమిషి** | **యోమ్ షెషి** | **యోమ్ షబ్బాత్** |
| (ఆదివారము) | (సోమవారము) | (మంగళవారము) | (బుధవారము) | (గురువారము) | (శుక్రవారము) | (శనివారము) |

వారము వారము ఏడవ దినము **విశ్రాంతిదినము ( షబ్బాత్** ) అని లేవీ 23:3 చెప్తుంది. యెహేజ్కేలు 46:2, లూకా 13:14 ప్రకారం పనిచేయు ఆరు దినములు అంటే యోమ్ రిషోన్ నుండి యోమ్ షెషీ వరకు. **షబ్బాత్** అంటే 7వ దినము విశ్రాంతిదినము. దానినే ఒక వారము weekend అంటారు అంతే కాని వారము మధ్యలోనుండి ఏడురోజులు లెక్కకట్టి వచ్చిన రోజున వారము అంటే అది అజ్ఞానమే అవుతుంది. పరమతండ్రి ఎప్పుడు అల్లరికి (కన్ఫ్యూజన్‌కి) కర్తకాదు. ఈ మహా మేధావులందరు ఇలా మూడు విశ్రాంతిదినములు ఉన్నవని చెప్పి ప్రజలను బోల్తాకొట్టిస్తారని పరమతండ్రి అక్కడ పులియని రొట్టెలపండుగ మొదటిదినమునకు, ఆఖరి దినమునకు షబ్బాత్ (విశ్రాంతిదినము) అని వ్రాయించకుండా **కోదేష్ మిక్రా** (పరిశుద్ధసమాజపుదినము) అని వ్రాయించాడు. గనుక మనం లెక్కపెట్టవలసినది. **షబ్బాత్** (విశ్రాంతిదినము) మరుసటి దినము నుండే కాని **కోదేష్ మిక్రా** (పరిశుద్ధసమాజపుదినము) తరువాత దినమునుండి కాదు. అదే పర్ణశాలపండుగ విషయంలో మొదటిదినము, ఆఖరిదినము **షబ్బాత్** (విశ్రాంతిదినము) అని వ్రాయించాడు. 3వ పేజీలోని చార్టు చూడండి.

| నీసాన్ 14<br>పస్కా | నీసాన్ 15<br>పు.రొ.ప.1 | నీసాన్ 16<br>పు.రొ.ప.2 | నీసాన్ 17<br>పు.రొ.ప.3 | నీసాన్ 18<br>పు.రొ.ప.4 | నీసాన్ 19<br>పు.రొ.ప.5 | నీసాన్ 20<br>పు.రొ.ప.6 | నీసాన్ 21<br>పు.రొ.ప.7 |
|---|---|---|---|---|---|---|---|
| రాత్రి / పగలు | రాత్రి / పగలు | రాత్రి / పగలు | రాత్రి / పగలు | రాత్రి / పగలు | రాత్రి / పగలు | రాత్రి / పగలు | రాత్రి / పగలు |
| | **కోదేష్ మిక్రా**<br>(పరిశుద్ధసమాజపుదినము) | | | | **షబ్బాత్**<br>(విశ్రాంతిదినము) | | **కోదేష్ మిక్రా**<br>(పరిశుద్ధసమాజపుదినము) |

ఏడు పరిపూర్ణమైన **షబ్బాత్‌లు** (విశ్రాంతిదినములు) రావాలని ఇంటర్‌లైన్‌ఇయర్ హెబ్రీ గ్రీకు బైబిలు ఋజువుపరుస్తుంది. **23:15,16** And you shall number to you from the next day after the **sabbath** from the day you bring in the sheaf of the wave offering, they shall be **seven perfect sabbaths**. to the next day after the **seventh sabbath,** you shall number fifty days. and you shall bring near a new food offering to....page no 108 డెబ్బది మంది యూదుల రబ్బీలు వ్రాసిన సెప్టుజెంట్ తీసి అక్కడ కూడా తప్పుగా చెప్పడాని ప్రయత్నిస్తున్నారు ఈ ప్రభుద్దులు అదీ చూద్దామా! And ye shall number to yourselvs from the day after the **sabbath**, from the day on which ye shall offer the sheaf of the heave - offering, **seven weeks**. until the morrow after the **last week** ye shall number fifty days. and shall bring a new meet -offering to the ....
***Septuagint with apocrypha Greek and English page no...160.***

**లేవి 23:39** అయితే ఏడవ నెల పదునైదవ దినమున మీరు భూమిపంటను కూర్చుకొనగా ఏడుదినములు యావెకు పండుగ ఆచరింపవలెను. మొదటి దినము **విశ్రాంతిదినము**, ఎనిమిదవ దినము **విశ్రాంతిదినము.**

**Levi 23:39** Also in the fifteenth <chamesh> <`asar> day <yowm> of the seventh <sh@biy`iy> month <chodesh>, when ye have gathered <'acaph> in the fruit <t@buw'ah> of the land <'erets>, ye shall keep <chagag> a feast <chag> unto the LORD <Yahweh> seven <sheba`> days <yowm>: on the first <ri'shown> day <yowm> shall be a sabbath **<shabbathown>**, and on the eighth <sh@miyniy> day <yowm> shall be a sabbath **<shabbathown>**.
Ex 23:16; De 16:13

| ఏతనీమ్ 15<br>పర్ణశాలలపండుగ 1 | ఏతనీమ్ 16<br>పర్ణశాలలపండుగ 2 | ఏతనీమ్ 17<br>పర్ణశాలలపండుగ 3 | ఏతనీమ్ 18<br>పర్ణశాలలపండుగ 4 | ఏతనీమ్ 19<br>పర్ణశాలలపండుగ 5 | ఏతనీమ్ 20<br>పర్ణశాలలపండుగ 6 | ఏతనీమ్ 21<br>పర్ణశాలలపండుగ 7 | నీసాన్ 22<br>పు.రొ.ప.8 |
|---|---|---|---|---|---|---|---|
| రాత్రి పగలు | రాత్రి పగలు | రాత్రి పగలు | రాత్రి పగలు | రాత్రి పగలు | రాత్రి పగలు | రాత్రి పగలు | రాత్రి పగలు |
| షబ్బాత్<br>(విశ్రాంతిదినము) | | | | | | | షబ్బాత్<br>(విశ్రాంతిదినము) |

| సెప్టుజెంట్ (70 మంది యూదుల రబ్బీలు వ్రాసిన LXX) | ఇంటర్‌లైనియర్ హెబ్రీ, గ్రీకు, ఇంగ్లీష్ |
|---|---|
| **Levi 23:15,16** And ye shall number to yourselvs from the day after the **sabbath,** from the day on which ye shall offer the sheaf of the heave - offering, **seven weeks**. until the morrow after the **last week** ye shall number fifty days. and shall bring a new meet - offering to the ..........<br>***Septuagint with apocrypha Greek and English page no 160.***<br><br>**1. After the sabbath**<br>**2. Seven Weeks**<br>**3. The morrow after the Last Week**<br>**Levi 23:7,8** And the first day shall be a **holy convocation** to you: and the seventh day shall be a **holy convocation** to you.<br>**Levi 23:39** on the first day there shall be a **rest**, and on the eight day a **rest**. | **Levi 23:15,16** And you shall number to you from the next day after the **sabbath** from the day you bring in the sheaf of the wave offering, they shall be **seven perfect sabbaths**. to the next day after the **seventh sabbath**, you shall number fifty days. and you shall bring near a new food offering to .......<br>***Interlinear Hebrew, Grek, English page no 108***<br><br>**1. After the Sabbath**<br>**2. Seven perfect Sabbaths**<br>**3. After the seventh Sabbath**<br>**Levi 23:7,8** On the first day uou shall have a **holy gathering** and the seventh day shall be a **holy gathering.**<br>**Levi 23:39** on the first day a **sabbath**, and on the eight day a **sabbath.** |

యెహోషువ 5:10,11,12 వచనాలు ప్రకారం పస్కా పోయిన మరునాడు అంటే 15వ తారీఖున అవ్వాలి. 15వ తారీఖు ఏమవుతుంది. పులియని రొట్టెల పండుగ(కోడేష్ మిక్రా) అంటే పరిశుద్ధసమాజపుదినము. ఆరోజునే వారు క్రొత్త ఆహారము తింటే అదేరోజునుండి పెంతెకోస్తుకు లెక్క కడితే ఆ సం॥రం పెంతెకోస్తు సీవాన్ 5కు వస్తుంది. ఒక్కసారి మీరు ట్రైచేసి చూడండి. సీవాన్ 5వ తారీఖునకు పెంతెకోస్తు వస్తే తప్పు అవుతాది. మరియు వారి సిద్ధాంతమునకు ఇబ్బంది కలుగుతుంది గనుక పస్కా 14న కాకుండా 15న (పులియని రొట్టెల పండుగ మొదటిదినమున చేసి) 16 నుండి లెక్కిస్తారు. అయితే లేవీ 23వ అధ్యాయం అలాగే చెప్తుందా చదవండి లేవీ 23:5,6 ఇది ఎనిమిది దినముల పండుగా? లేక ఏడు దినముల పండుగా? పరిశుద్ధనామములు బోధించే బోధకుల తప్పుడు బోధ మీకు అర్ధమవుతుందా? వీళ్ళంతా వాక్య పరిజ్ఞానం లేనివాళ్ళు. ఇశ్రాయేలీయులు ఐగుప్తులో పస్కా ఎప్పుడు చేసారు? ఏరోజు బయలుదేరారు. సంఖ్యా 33:3 చదివి మీరే చెప్పండి. అటులనే నిర్గమ 12:1-20, ముఖ్యంగా 18వ వచనం ప్రకారం 21వ తారీఖునకు పండుగ అయిపోవాలి. 14,15,16,17,18,19,20,21 ఇప్పుడు ఎన్నిరోజులు వచ్చాయో మీరే లెక్కించండి.

1. పస్కా మొదటిరోజున (ఆదివారము) వస్తే............................1వ రోజు పెంతెకోస్తు.........................సీవాన్ 11న వస్తుంది.
2. పస్కా రెండవరోజున (సోమ వారము) వస్తే.........................1వ రోజు పెంతెకోస్తు..........................సీవాన్ 10న వస్తుంది.
3. పస్కా మూడవరోజున (మంగళ వారము)వస్తే..................1 రోజు పెంతెకోస్తు..........................సీవాన్ 9న వస్తుంది.
4. పస్కా నాలుగవరోజున (బుధ వారము)వస్తే........................1వ రోజు పెంతెకోస్తు.........................సీవాన్ 8న వస్తుంది.
5. పస్కా ఐదవరోజున (గురు వారము) వస్తే...........................1వ రోజు పెంతెకోస్తు.........................సీవాన్ 7న వస్తుంది.
6. పస్కా ఆరవరోజున (శుక్ర వారము) వస్తే.............................1వ రోజు పెంతెకోస్తు.........................సీవాన్ 6న వస్తుంది.
7. పస్కా ఏడవరోజున (శనివారము) వస్తే..............................1వ రోజు పెంతెకోస్తు.........................సీవాన్ 12న వస్తుంది.

11,10,9,8,7,6,12 తేదీలన్ని ఆదివారమునే వచ్చును. అలా యెహోషువ 5:10,11,12 వచనాలప్రకారము ఆసం॥రం 6నే వచ్చి ఉండవచ్చు. కాదనడానికి ఏముంది? ప్రతీసం॥రం 6నే వస్తాది అనడాన్కి ఆధారం ఎక్కడ? గనుక యెహోషువ 5:10,11,12 వచనాలు తీసి అబద్దికులైన సబ్బాతీయులు గారిడీ చేద్దామనుకున్నా వాక్యం ఒప్పుకోదు. గనుక సత్యాన్వేషులు కంగారు పడవలసింది లేదు. మెస్సీయను శోదించిన సాతానుకూడా వాక్యమునే (మత్తయి 4:6, కీర్తనలు 91:11) వక్రీకరించి ఇలా వ్రాయబడిఉంది అని అంది. మెస్సీయ అయితే వేరొకచోట ఇలా వ్రాయబడి ఉంది అంటూ దానిని త్రిప్పికొట్టాడు. సాతాను బోధకులు వాక్యం చెపుతూ కుయుక్తిగా బోధిస్తూ ఉంటారు. వాక్యానికి వంకర వ్యాఖ్యానం చేస్తూ, తప్పుడు అర్ధాలు చెపుతూ ఉంటారు. వాటిని ఆత్మ సంబంధులు మాత్రమే పసిగట్టగలరు. మిగతా వారంతా వారి మోసంలో కూరుకుపోతారు. వారి తప్పుడు లెక్కను కూడా చూద్దామా? ఇక యాషేరు 82:6 ప్రకారం చూసిన, సీవాన్ 6వ తేది 7 సం॥రాలలో ఏదో ఒక రోజు వస్తుంది గనుక అక్కడ కూడా కంగారు పడవలసింది లేదు. అదీ చూస్థా! Yahser 82:6 - And in the third month from the children of Israel's departene from Egypt, on the sixth day thereof, the Lord gave to Israel the ten commandments on mount sinai వారికి

1. పస్కా మొదటిరోజున (ఆదివారము) వస్తే..........................పెంతెకోస్తు 3వ రోజు.........................సీవాన్ 6న వస్తుంది.
2. పస్కా రెండవరోజున (సోమ వారము) వస్తే........................ పెంతెకోస్తు 4వ రోజు.........................సీవాన్ 6న వస్తుంది.
3. పస్కా మూడవరోజున (మంగళ వారము)వస్తే.................. పెంతెకోస్తు 5వ రోజు ........................సీవాన్ 6న వస్తుంది.
4. పస్కా నాలుగవరోజున (బుధ వారము) వస్తే.........................పెంతెకోస్తు 6వ రోజు.........................సీవాన్ 6న వస్తుంది.
5. పస్కా ఐదవరోజున (గురు వారము)వస్తే.............................పెంతెకోస్తు 7వ రోజు .........................సీవాన్ 6న వస్తుంది.
6. పస్కా ఆరవరోజున (శుక్ర వారము)వస్తే........................... పెంతెకోస్తు 1వ రోజు.........................సీవాన్ 6న వస్తుంది.
7. పస్కా ఏడవరోజున (శనివారము)వస్తే............................. పెంతెకోస్తు 2వ రోజు.........................సీవాన్ 6న వస్తుంది.

3,4,5,6,7,1,2 రోజులన్నీ సీవాన్ 6నే వచ్చును. వీళ్ళలోనే మరో రెండు గ్రూపులున్నాయి. వాళ్ళు పెంతెకోస్తు ఎప్పుడూ సీవాన్ ఆనే రాదు, 7,8 తేదీల్లో కూడా వస్తూ ఉంటాది అని చెప్తారు. మరి వాళ్ళ లెక్కలెలాగో వారినే అడిగి తెలుసుకోవాలి.

ఒక్కటి మాత్రం ఖచ్చితం అది ఏమంటే "పెంతెకోస్తు ఎప్పుడూ సీవాన్ 6న రాదు" అట్లా వచ్చేలా అయితే పరమతండ్రియైన యావె అన్ని పండుగలకు తేదీలు యిచ్చినట్లే దీనికి కూడా తేదీ చెప్పియుండెడివాడు. కాని దీనికి తేదీ చెప్పక లెక్కపెట్టమని చెప్పాడు. గనుక పరమతండ్రి ఇవ్వని తేదీని ఇచ్చేది సాతాను మాత్రమే.

ఎప్పుడూ ఆదివారమే ఎలా వస్తుంది? అది వీరి బాధ. ఇది అర్ధంకాక "గుడ్‌ఫ్రైడే - ఈస్టర్ సన్‌డే" కి ముడిపెట్టేస్తున్నారు. లెంట్ లెక్కలు ఏమిటో తెలుసుకోకుండా మాట్లాడుట మంచిది కాదు. ముందుగా బస్మబుధవారము - లెంట్ - గుడ్‌ఫ్రైడే - ఈస్టర్ సన్‌డేల సంగతి తెల్సుకుంటే మంచిది. మీరు కేథలిక్స్ దగ్గరకు, ప్రొటెస్టంటులు దగ్గరకు వెళ్ళి ఆ లెక్కలు నేర్చుకోండి. ఆ లెక్కలుకి పెంతెకోస్తు లెక్కలకి అసలు సంబంధం లేదు.

లేవీ 23:15,16 ప్రకారం విశ్రాంతిదినమునకు మరునాటి నుండి 7విశ్రాంతిదినములు గల 7 వారములు లెక్కిస్తే అది ఖచ్చితంగా ఆదివారమే వస్తుంది.

తమరు కూడా ఇదే కౌంటింగ్ తప్పుగా చేస్తూ 7 వారములు అని లెక్కిస్తూ సీవాన్ 6కే వస్తుందని ఋజువు చేయ ప్రయాసపడుచున్నారు. గనుక తమరి లెక్క తమరు చెప్పినట్లు "గుడ్ ఫ్రైడే - ఈస్టర్ సన్‌డే" లెక్కల వలె ఉందేమో తమరే గ్రహించుకోవాలి. పెంతెకోస్తు ఎప్పుడూ సీవాన్ 6నే వస్తుందని అబద్దములు చెప్తున్న మీరు అది ఏరోజో చెప్పగలరా? మీకు 3,4,5,6,7,1,2 రోజులన్నీ సీవాన్ 6నే వస్తున్నప్పుడు మీరు యెహోషువ 5:10,11 వచనాల ప్రకారం అది ఏరోజో మీరు చెప్పండి చెప్పగలరా? చెప్పలేరు. కాని మేము చెప్పగలం. పస్కా ఆరవ రోజున వస్తేనే పెంతెకోస్తు 1వ రోజు (ఆదివారం) వస్తుంది. గనుక యెహోషువ 5:10,11 వచనాల ప్రకారం ఆరోజు ముమ్మాటికీ ఆదివారం అయ్యి ఉండాలి. ఆసం॥ము పస్కా ఆరవ రోజున వచ్చి ఉండాలి. వాక్యములో మీ గారడీకి తావులేదు.

సంవత్సరాలు సంవత్సరాలు గడుస్తున్నా పెంతెకోస్తు ఎప్పుడు అంటూ ఇంకా సందిగ్ధంలోనే ఉండక, పెంతెకోస్తు పండుగ ప్రతీ సం॥రము ఆదివారముననే వచ్చును అనే నగ్న సత్యమును గ్రహించి పండుగను ఆచరించుటకై రండి. ఈ సం॥ము (2010) పెంతెకోస్తు పండుగ మే 23న వచ్చినది. (మొదటిపేజీలోని చార్టు చూడండి) కావున సత్యము నెరిగిన సహోదరులందరూ ఆ తేదీనకు మలికిపురం వచ్చిపండుగలో పాలు పొందండి.యావె దీవెనలు మెండుగా ఆనందించండి. యషువ మెస్సీయ పరిచర్యలో మీ అందరికి మా ఆహ్వానం.

**ఏటికి మూడు మారులు, అనగా పొంగని రొట్టెల పండుగలోను వారముల పండుగలోను పర్ణశాలలపండుగలోను నీ ఎలోహీమైన యావె ఏర్పరచుకొను స్థలమున నీమగవారందరు ఆయన సన్నిధిని కనబడవలెను. వారు వట్టి చేతులతో యావె సన్నిధిని కనబడక, నీ ఎలోహీమైన యావె నీ కనుగ్రహించిన దీవెన చొప్పున ప్రతీవాడును తన శక్తి కొలది యియ్యవలెను. ద్వితి. 16:16,17**

**ఎడిటర్స్ నోట్**

ప్రియ పాఠకులకు షలోం. పత్రికను ఉచితముగా పొందుచున్నవారు తప్పక సం॥ర చందా రూ. 50/- పంపి పత్రికను పొందవలెను. ఈ పరిచర్య ద్వారా బాప్తీస్మము పొంది సత్యములో నడచుచున్న సహోదరులు తప్పక పత్రిక పరిచర్యకై సహకరించవలెను. దూరముగా ఉన్న సహోదరులు తమ కానుకలను ఆన్‌లైన్ ద్వారా పంపించవచ్చును.

Isaac E. Kusuma
Online A/C No. **10664134898**
Bank Code 0885
SBI, Narsapur, W.G.Dt

Isaac E. Kusuma
Online A/C No.**ABG 0361-10025001028**
Bank Code 0361
Andhra Bank, Malikipuram

# అపోస్తలులు, ప్రవక్తలు, సువార్తికులు, కాపరులు, ఉపదేశకులు

మెస్సీయ శరీరము/సమాజము క్షేమాభివృద్ధి పొందుటకు, పరిచర్యధర్మము జరుగుటకు పరమతండ్రి 5 రకాల సేవకులను ఏర్పాటు చేసాడు.

1. ఆపోస్తలులు : మత్తయి 10:2-4, మార్కు 3:13-19, లూకా 6:13-16 అ॥కార్య1:25,26, 1 కొరింధి9:1,2, 15:9, రోమా 16:7, 2 కొరింధి11:5,12:11
2. ప్రవక్తలు : అ॥కార్య 11:27,13:1, 15:32
3. సువార్తికులు : అ॥కార్య 21:8
4. కాపరులు : యోహాను 21:15,16,18,20:28
5. ఉపదేశకులు : 1 కొరింధి 15:1,2,3, 4:15

వీళ్ళను మాత్రమే పరమతండ్రి తన సమాజమును/శరీరమును క్షేమాభివృద్ధి పరచుటకు, పరిచర్య ధర్మము జరుగుటకు ఏర్పాటు చేసుకున్నాడు. ఎఫెస్సీ4:13,14 మొదటి శతాబ్ధమునుండి మెస్సీయ సమాజము మెస్సీయను చేరువరకు వీరే సమాజములను నడిపిస్తూ ఉంటారు. వీరు మెస్సీయ బోధలోను, అడుగు జాడలలోను నడుస్తున్నట్లే (1కొరింధి11:1, 1పేతురు2:21) విశ్వాసులు అపోస్తలుల బోధయందును సహవాసమందును నడువవలసియున్నది. (అ॥కార్య2:42)

ఇది యషువ మెస్సీయ పెట్టిన క్రమమై యుండగా, సాతాను ఇదే క్రమమును పోలి అక్రమస్తులను మెస్సీయ పొలములోనికి చొప్పించాడు. ఆ అక్రమస్తులు కూడా అపోస్తలులమంటూ దొంగ అపోస్తలులై యున్నారు. అదే రీతిగా ప్రవక్తల్లా కనిపిస్తున్న అబద్ధ ప్రవక్తలై యున్నారు. సువార్తికులంటూనే వేరొక సువార్త చేసేవారున్నారు. కాపరులంటూనే గొఱ్ఱెలను మింగే దొంగకాపరులై యున్నారు. ఉపదేశకులంటూనే తప్పుడు ఉపదేశములను బోధించువారైయున్నారు. ఇప్పుడు వారిని కూడా వాక్యంలో చూద్దామా!

1. దొంగ అపోస్తలులు : 2 కొరింధి11:13-15, ప్రకటన 2:2
2. అబద్ధ ప్రవక్తలు : మత్తయి7:15, అ॥కార్య 13:6-11
3. తప్పుడు సువార్తికులు : గలతీ 1:6-9, అ॥కార్య 15:24
4. దొంగ కాపరులు : అ॥కార్య 20:29, 3 యోహాను 9,10
5. తప్పుడు ఉపదేశకులు : ఎఫెస్సీ 4:14

గనుక 1.అపోస్తలులున్నారు, దొంగ అపోస్తలులున్నారు 2.ప్రవక్తలున్నారు, అబద్ధప్రవక్తలున్నారు 3.సువార్తికులున్నారు తప్పుడు సువార్తికులున్నారు 4. కాపరులున్నారు,దొంగ కాపరులున్నారు 5. ఉపదేశకులున్నారు, తప్పుడు ఉపదేశకులున్నారు.

అయితే మరి వీరిని తెలుసుకోవడం ఎలా? వాక్యంద్వారా చాలా సులభం. వాక్యం తెలియని వారికి చాలా కష్టం.

1. యషువ మెస్సీయ తన సేవకు పిలిచిన వారిని సమస్తమూ వదిలి రమ్మన్నాడు.
లూకా14:25-33 అలాగే వచ్చారు. మార్కు10:28-31.

2. పనిమాన్పించి తీసుకొచ్చాడు యోహాను 21:3-18.

3. మెస్సీయ సువార్త సేవకు పిలిచిన వారిలో స్త్రీలు ఎవరూ లేరు. అందరూ పురుషులే ఉన్నారు. ఇది చాలా ముఖ్యమైన విషయం. చదువరులు గ్రహించాలి. స్త్రీలు సువార్త చేసినట్లుగాని, వాక్యం బోధించినట్లుగాని, పత్రికలు వ్రాసినట్లుగాని, అపోస్తలులుద్వారా పంపబడినట్లుగాని, బాప్తిస్మములు ఇచ్చినట్లుగాని, వివాహం నిషేదించి సమర్పించుకున్నట్లుగాని, రొట్టె-ద్రాక్షారసము పంచి యిచ్చినట్లుగాని, స్వస్థత ప్రార్ధనలు చేసినట్లుగాని మొదటి శతాబ్దపు అపోస్తలుల బోధలలో కానరావు.

4. యవ్వనకాలంలోనే పిలిచాడు (యోహాను21:18, లూకా 3:23, అ॥కార్య9:1-18)

5.ప్రత్యేక పరచుకొని తన పనిని చేయించుకుంటాడు. అ॥కార్య13:2, ఫిలేమోను 1:1

6. పరమతండ్రి మాటకు ఇచ్చినంత విలువ మత నాయకులకు యివ్వరు. అ॥కార్య 4:19

7. మతశాఖ నాయకుల మాటలకన్నా పరిశుద్ధాత్మ మాటలకే ప్రాధాన్యత యిచ్చువారు. అ॥కార్య5:17-32

8. ఎన్ని సంఘనాయకులు కట్టుకట్టుకుని వచ్చినా ధైర్యంగా వాక్యం బోధించగలవారై యుంటారు. అ॥కార్య 6:8-10

9. పరమతండ్రి విషయంలో అవమానమునే ఆనందంగా స్వీకరించువారై యుంటారు. అ॥కార్య5:41

10. పరిశుద్ధాత్మకు విధేయులై నడుస్తూ ప్రయాణించువారై ఉంటారు. అ॥కార్య16:6-10

11. ఇతర ఆత్మపూర్ణుల నుండి నేర్చుకొను విధేయత కలిగినవారై ఉంటారు. ఆ॥కార్య 18:24-28

12. పరమతండ్రి యొక్క దర్శనములను, ప్రత్యక్షతలను కలిగి జీవిస్తారు. 2కొరింధి12:1

(ఇవి కేవలం కొన్ని ఉదాహరణలు మాత్రమే) "నిజమైన పరమతండ్రి సేవకుల లక్షణములు" కావలసినవారు మాకు వ్రాయండి పంపిస్తాము. ఇప్పుడు ప్రతీవారు సేవకులేనట, యాజకులేనట, ప్రతీవారు పరిశుద్ధులేనట. సత్యమునెదిరించు ప్రతీవాడు మాట్లాడుమాట ఇది. మోషేమీద తిరుగుబాటు చేసినవారు అన్నమాటలే (సంఖ్యా 16:1-33) నేడు కొంతమంది అంటున్నారు. వాళ్ళ స్వకీయనాశనమునకు వారు అంటున్న మాటలు అవి. ప్రతీవారు సేవకులే/యాజకులే/ పరిశుద్ధులే అయితే ప్రతీవారు పుల్‌ఫిట్ మీదే ఉండాలి గాని క్రింద ఎందుకు కూర్చుంటున్నారు. ప్రతీవారు యాజకులే అయితే విశ్వాసులు ఎందుకు ఉంటారు? ప్రతీవారు సేవకులే అయితే మీరు ఇంకొకరివద్ద బాప్తిస్మం పొందడం ఎందుకు? ఒకసారి ఈ వాక్యాలు చదవండి. 1కొరింధి12:29-31, 14:26-33, యాకోబు 3:1 లేవీ యాజక క్రమము- మెల్కిసెదెకు యాజక క్రమము అనడానికి మెల్కెసెదెకు అబ్రహామును దర్శించినపుడు (ఆది 14:17-20) లేవీయులు ఎక్కడ ఉన్నారో ఈ వచనం చదివితే తెలుస్తుంది. హెబ్రీ 10:7. తల-తోక తెలియని వ్రాతలు వ్రాసి పరమతండ్రి క్రమమునే తప్పుపెట్ట ప్రయాసపడకండి. క్రొత్తనిబంధనలో 1కొరింధి 9:1-13 వరకూ చదివితే మెస్సీయ శిష్యులు ఎలా పోషించబడాలో వివరించాడు. వాళ్ళకు గండి కొట్టడానికే గదా మీలాంటి దొంగలందరూ ప్రతీవాడూ యాజకుడే అనడం? ఎవరు చేయవలసిన పని వారు చేస్తేనే అందం, క్రమం. కుక్క చేయవలసిన పని గాడిద చేసి, గాడిద చేయవలసిన పని కుక్క చేస్తే ఏం జరిగిందో మనం చిన్నప్పుడే తెల్సుకున్నాం. గనుక పద్ధతులు నేర్చుకొని వ్రాతలు వ్రాస్తే బాగుంటుంది. బ్రతకలేనపుడు ఈ పనికి రాకూడదు. అయన సేవకులు నూటికి నూరుశాతం ఆయన మీద ఆధారపడి జీవించాల్సిందే. అలా ఆయన మీద ఆధారపడి జీవించని వారు ఆయన సేవకులు కారు. చెట్టు పేరు చెప్పి కాయలు ఆమ్ముకునే దొంగ రకాలు అవుతారు యెషయా 4:1. పరమతండ్రియొక్క సమాజము ప్రపంచమంతా వ్యాప్తి చెంది ఉంది. ఆ సమాజమునకు ఈ అయిదుగురు (అపోస్తలులు, ప్రవక్తలు, సువార్తికులు, కాపరులు, ఉపదేశకులు) పరిచర్య చేయవలసిన వారై యున్నారు. అయితే ఇక్కడ కూడా సాతాను ప్రవేశించి సత్యము ప్రకటిస్తున్నాము అని చెప్పువారిలోనే గ్రూపులుగా విడిపోయి వారి వారి యిష్టాలను నెరవేర్చుకుంటున్నారు. నేనే ప్రవక్తను అని ఒకరంటుంటే, కాదు నేనే ఏర్పాటు చేయబడిన వాడను, తండ్రి నాతోనే మాట్లాడుతున్నాడు నాద్వారానే సమాజమును కట్టుచున్నాడు. నేను చెప్పిందే వేదము, నేనే సమాజమునకు సోల్‌మోనార్క్ అన్నట్లు ప్రవర్తిస్తున్నారు. వాక్యమెరుగని విశ్వాసులు వాళ్ళకు శిష్యులుగా పిలువబడుచూ, వారు ఏమి చెపితే అది చెయ్యడమే గాని, అది వాక్యానికి సరిపోతుందో లేదో తెల్సుకోకుండా మూర్ఖంగా ప్రవర్తిస్తున్నారు. అపోస్తలుల సువార్తను మీరు పరిశీలిస్తే ఫిలిప్పు సువార్త చేసిన ప్రాంతానికి పేతురును-యోహానును యెరూషలేంలోని పెద్దలైన అపోస్తలులు పంపించారు. అ॥కార్య 8:14-16. అటులనే సిరియాలోని అంతియొకయ ప్రాంతంలో చెదరిపోయిన వారు సువార్త చేయగా యెరూషలేంలోని పెద్దలైన అపోస్తలులు విని బర్నబాను అక్కడకు పంపించారు అ॥కార్య 11:19-26. అపోస్తలుడైన సౌలు అన్ని సమాజమందిరాలలోనూ బోధించాడు, అన్ని సమాజమందిరాలను దర్శించాడు. ఆఖరికి అన్ని సమాజములకు పత్రికలు వ్రాసాడు. అన్ని సమాజములకు ఒకే క్రమమును బోధించాడు. అదేవిధంగా ప్రకటన గ్రంథం వ్రాసిన యోహాను 7 సమాజములకు ఉత్తరములు వ్రాసాడు. అపోస్తలుడై సౌలు-బర్నబాలు సువార్త చేసి వచ్చిన ప్రదేశములను బర్నబా-మార్కు దర్శించారు. అపోస్తలులందరూ ఎంతో చక్కగా కలిసికట్టుగా సువార్త చేసారు. ఇతర సువార్తకులను కూడా ప్రేమించమని, చేర్చుకోమని ఉత్తర్వులు సిఫార్సుచేసారు. ఆ॥కార్య 18:24-28, 2కొరింధి 8:23-24, తీతు 1:5, 2 పేతురు 3:15,16. సున్నతి కలిగిన వారు సున్నతి లేనివారు అనే బేధం లేకుండగా కలిసికట్టుగా ఎంతో చక్కగా మంచి సహోదరులవలె జీవించారు. పెండ్లి చేసుకున్నవారు, పెండ్లి నిషేదించినవారు ఇద్దరు కూడా కలిసికట్టుగా సేవ చేసారు. వాళ్ళ మధ్య ఎంతో మంచి అవగాహన ఉంది. ఇప్పుడేంటి ఈ బోధకుల మధ్య ఈ భేదాభిప్రాయములు? మిషను సిద్ధాంతములు ముఖ్యం తప్ప, అపోస్తలుల మాదిరి గాని, వాక్య ఐక్యతను గాని ఎవరూ చూడటం లేదే? ఎవరికి వారే గీతలు/బౌండరీలు కట్టుకొని స్వనీతిని ప్రదర్శిస్తూ గొప్ప భక్తుల్లా నటిస్తున్నారు. ద్రాక్షతోటగుత్తకాపుల్లా వాళ్ళ సొంత సమాజాల్ల తలంచుకుంటూ ఆఖరికి మెస్సీయనే వారి వారి సమాజముల నుండి బయటకు వెళ్ళగొట్టి, ఆయన పంపించే ప్రతీ వర్తమానమును అంగీకరింపక, తన ద్వారా పంపబడిన వారిని బయటకు గెంటివేస్తూ ఎవరి యిష్టం వారు నెరవేర్చుకుంటున్నారు. ఈ మతశాఖ సంఘములన్ని మెస్సీయ పేరు పెట్టుకుని సాతాను అధికారమును సంఘపెద్దల/ కమిటీ అధికారముల క్రిందనే పనిచేస్తున్నవి. వాస్తవానికి ఇవన్ని అగ్నిగుండమునకు సిద్ధపడుచున్న సంఘములు. ఎవరో ఒక వ్యక్తిని నాయకుడిగా అంగీకరించడం, యిక విశ్వాసులు అతను చెప్పినట్లే చేయడం. అతనినే ప్రవక్తగానో లేక అపోస్తలునిగానో లేక అంత్యకాల వర్తమానికునిగానో హెచ్చించి అతన్ని పొగుడుకుంటూ అతనిని గూర్చి సువార్త చేయడానికే విశ్వాసులు ఆతురపడుచున్నారు. యషువ మెస్సీయ సమాజమంటే ఒక వ్యక్తిద్వారా, లేక ఒకే ఒక ప్రవక్తద్వారా నడిపించబడే లోకల్ సంఘం కాదు. మొదటి శతాబ్ధంలోని అపోస్తలుల మాదిరిలేని బోధకులను గాని, సంఘములను గాని నిజమైన విశ్వాసులు ఆనుసరించకూడదు. అట్లు గుడ్డిగా అనుసరిస్తే పరలోకం కాదు అగ్నిగుండానికి వెళ్ళవలసి ఉంటుంది. రీసెంట్‌గా ఒక విశ్వాసి నాతో మాట్లాడుతూ..... మేము సున్నతి సంబంధులం, మాకు ఒక ప్రవక్త ఉన్నాడు. ఆయన పేరు కూడా నీవు ఎత్తడానికి సరిపోవు. నీవు నాకు సహోదరుడవు కావు... అని అన్నాడు. ఇలాంటి విశ్వాసులు ఒక ప్రక్కమాత్రమే వాక్యాన్ని తెల్సుకుంటారు. ఎదుటివారు చెప్పేది వినరు. వాక్యభావాన్ని గ్రహించరు అయితే, అపోస్తలుల కాలంలో సున్నతి పొందాలనెడిది (అ॥కార్య 15 అధ్యాయం) ఒక అబద్ధబోధ. అయినా సున్నతి పొందిన అపోస్తలులు+ సున్నతి పొందని తీతు (గలతీ 2:3) ఎంతో కలిసికట్టుగా, చక్కగా ఉన్నట్లు వాక్యం బోధిస్తుంది. చదవండి. ఈ వాక్యాలు 2కొరింధి 3:12,8:16-24,12:17-18) ఆది అపోస్తలుల మధ్య లేని ఈ సున్నతి బేధం వీళ్ళకెందుకో? గనుక వీళ్ళది ఎవరి మాదిరో మనకు అర్ధం అవుతుంది గదా! అదే రీతిగా ఇంకొక విశ్వాసి పెంతెకోస్తు సంఘానికి చెందినవాడు. ఇతడుకూడా పై వారి వలె వారి బోధకులు చెపితేనే వింటాడట. ఇతర బోధకులెవరు చెప్పినా వినడట. ఇతని మిషను సిద్ధాంత ప్రకారం పెండ్లి చేసుకోకుండా ఉంటేనే ఖచ్చితమైన బోధకుడంట. పెండ్లి చేసుకున్నవారు బోధకులు కారంట. ఇవన్నీ బుద్ధిహీనమైన మాటలు. సౌలు పెండ్లి చేసుకోలేదు. పేతురు ఇతర అపోస్తలులు పెండ్లి చేసుకున్నారు. (1కొరింధి 9:5) వాళ్ళందరూ కలిసే సువార్త చేసారు. ఇది మిషనులు నడిపించే దయ్యపు నాయకులు ఆడుతున్న నాటకం. వాక్యమెరుగని విశ్వాసులు వాళ్ళకు వంత పాడుతున్నారు, వాక్యాన్ని బాగా చదివి, అర్ధం చేసుకుని నాయకుల తప్పుడు బోధలను, అక్రమ పద్ధతులను ఖండించాలి. అపోస్తలులు, ప్రవక్తలు, సువార్తికులు, కాపరులు, ఉపదేశకులు మొదలగు వారు అన్ని సమాజములకు అవసరం. ఏదో ఒక వ్యక్తి, లేక ఎవరో కొందరు, లేక ఏదో పనికిమాలిన కమిటీ చెప్పే మాటలు కాదు. సార్వత్రిక సమాజమునకు క్షేమము కలిగించు ఆది అపోస్తలుల మాదిరిని విశ్వాసులు వెంబడించాలి. అప్పుడే వాక్య విశ్వాసులలో కార్యసిద్ధి కలుగజేస్తుంది. ఎంతసేపూ డినామినేషన్ బేధాలతో బౌండరీలు నిర్మించుకుని మేము గొప్ప, అంటే మేము గొప్ప అని డబ్బా వాయించుకుంటూ కూర్చుంటే వెళ్ళేది పరలోకం కాదు నరకం అని విశ్వాసులు గుర్తించుకొని పరమతండ్రి సేవకులను గౌరవించడం నేర్చుకోవాలి. అపోస్తలుడైన సౌలు పెండ్లి చేసుకోలేదు. ప్రతిష్ట సేవ అంటున్నావు గదా! మరి సౌలు విశ్రాంతిదినము పాటించాడు. బైబిల్లో ఎక్కడా. కనీసం ఒక్క చోట కూడా ఆదివారం ఆరాధన చేయ్యలేదు. మరి మీ సేవకులు ఆదివారం ఆరాధన ఎందుకు చేస్తున్నారు? దానికి వాక్యాధారం ఏది అడిగితే నోరు ఎత్తడు. పోని యషువ మెస్సీయ, ఆయన కూడా పెండ్లి చేసుకోలేదు గదా! ఆయన ఎక్కడ ఆదివారం ఆరాధన చేసాడో చూపించు అన్నాను. మరి ఈ మాదిరి ఎందుకు ఆచరించరు? అని అడిగితే నోట మాట రాదు.అబద్ధబోధకుల మాటలు (1తిమోతి4:1-4) సత్యమని నమ్ముతారు. నిజం చెప్పేవారిపై పగ పట్టడం (ఆమోసు 5:10) పరిపాటైపోయింది. ఆది అపోస్తలును మించిన అపోస్తలులు ఎవరు? నేడు అపోస్తలులుగా పిలువబడుచున్న వారంతా చేసేది/నడిచేది ఆది అపోస్తలుల మాదిరా? అపోస్తలుల ప్రేమ, సిద్ధాంతములు తెలియదు, అపోస్తలులు ఏనామమును బోధించారో అది తెలియదు. కానీ అపోస్తలుల వేషం వేసారు (2 కొరింధి 11:13-14) నిజమైన భక్తులు ఎవరూ వేషం చూడరు. వాళ్ళు చెప్పేవాక్యం చూస్తారు. వేషం చూసి మురిసిపోయేవారు వాక్యాన్ని గౌరవించరు. మనకు కావలసింది వాక్యమా? వేషమా? ఆది అపోస్తలులు బోధించినపుడు ఆదిమ విశ్వాసులు చూసింది వేషంకాదు వాక్యం. చదవండి (అ॥కార్య 13:42-48, 14:1, 17:4,11,12,34) సర్వము వదిలి వచ్చినవారు సత్యమును చెప్పాలి కదా, రోషం అనేది వాక్యంలో చూపించాలి గాని శారీరకంగా ఉద్రేకంలో చూపించడం కాదుకదా! శారీరక ఉద్రేకపరులు ఆత్మానుసారులు ఎట్లవుతారు? ఆత్మానుసారులు వివేకవంతులుగా ఉంటారు.(అ॥కార్య 5:33-42) ఆత్మానుసారులు ఆత్మద్వారా శారీరక క్రియలను చంపుకుంటారు.(గలతీ 5:16-24) జ్ఞానులు యోచనకలిగి జీవిస్తారు (యిర్మియా 18:18) ఆత్మానుసారులు ఉద్రేకానికి లోనవరు. (2 సమూ. 16:9-10) చిన్న మంద అను ఒక మిషనుకు చెందిన వ్యక్తి బోధకులుకు మీసములకు గడ్డములు ఉండకూడదని బోధిస్తున్నాడు. బైబిల్లో ఉన్న, పిలువబడిన చిన్నమంద (లూకా12:32) బోధకులకు మీసములు, గడ్డములు ఉన్నాయి. మీది ఏటైపు చిన్నమంద? మీచిన్నమందకి అపోస్తలులకి ఏమి సంభందం ఉంది? అని నిలదీసి అడిగితే.... ఏముంది? దాని పౌండర్ ఒక నేపాలీయుడట, ఆయనగారికి మీసములు, గడ్డములు ఇష్టం ఉండవు. గనుక మిషన్‌లో ఉన్నవారందరికి అవి ఉండకూడదు. అంటే వాక్యంతో ఏమి సంభందం లేదు. మిషన్ పౌండర్ ఏమి చెపితే అదే. చూసారా: నేటి బోధకుల పరిస్థితి? అసలు మీసము, గడ్డము లేనివాడు బోధకుడే కాదు.

యషువ మెస్సీయ డిసెంబరులో పుట్టలేదని. ఏతనీమ్ అనే 7వ నెల 15వ దినమున ఆయన జన్మించాడని నీసాన్ అనే మొటినెల 14వ తేదీన పస్కారోజున ఆయన చనిపోయాడని చెపితే...ఒక బోధకుడు కలవరపడ్డాడు. పరిశుద్ధాత్మ పొందిన వాడెవడైన కలవరపడతాడా? అసలు కలవరం ఎందుకు వస్తుంది?

1. యషువ మెస్సీయ పుట్టాడని తెలియగానే హేరోదురాజు కలవరపడ్డాడు. మత్తయి 2:3
2. యషువ మెస్సీయ షలోం (మీకుసమాధానం కలుగును గాక) అని చెప్పగానే శిష్యులు కలవరపడ్డారు లూకా 24:38
3. పెంతెకోస్తు రోజున అపోస్తలులు భాషలు మాట్లాడుతుంటే యూదులు కలవరపడ్డారు అ॥కార్య 2:6
4. అపోస్తలులు యషువ మెస్సీయ నామమును బోధిస్తున్నప్పుడు యాజకులు, అధిపతులు కలవరపడ్డారు అ॥కార్య 4:2-18
5. యషువయే మెస్సీయ అని అపోస్తలుడైన సౌలు బోధించడం ప్రారంభించగానే యూదులు కలవరపడ్డారు అ॥కార్య 19:23
6. ఎఫెస్సు పట్టణములో సౌలు బోధ వినగానే కంసాలివాడు కలవరపడ్డాడు. అ॥కార్య 19:23
7. ఫిలిప్పి పట్టణంలో పుతోను దెయ్యమును వెళ్ళగొట్టగానే వ్యాపారం చేస్తున్న యజమానులు కలవరపడ్డారు అ॥కార్య 16:16
8. యషువ మెస్సీయ సేన దయ్యమును పందులలోకి వెళ్ళగొట్టగానే పందుల కాపరులు కలవరపడ్డారు మత్తయి 5:14

పరిశుద్ధాత్మ క్రియలు ఎక్కడైతే మొదలవుతాయో అక్కడ నుండే ప్రజలకు కలవరం మొదలవుతుంది. మీకు కలవరం ఎందుకు వస్తుంది? మీలో పరిశుద్ధాత్మ లేదు కనుక మీ సిద్ధాంతములు వాక్యమునకు సరిపోవుట లేదు గనుక. మీవిశ్వాసము సరియైనది కాదు గనుక. మీరు సత్యవంతులు కాదు గనుక. మీరు బోధించేది వాక్యంలో లేదు గనుక. ఈ సత్యమును ఎదిరించే శక్తి మీకు లేదు గనుక మీరు కలవరపడుతున్నారు. విశ్వసించువాడు కలవరపడడు యెషయా 28:16 షబ్బాతీయులను చూడగానే మీకు ఎందుకు కలవరం వస్తుందో తెలుసా? ఆదివారం ఆరాధన బైబిల్లో లేదు గనుక. ఏతనీమనే ఏడవ నెల 15 వ తేదీన మెస్సీయ పుట్టాడు అనగానే మీకు కలవరం ఎందుకు వస్తుందో తెలుసా డిసెంబర్ 25న ఆయన పుట్టాడని బైబిల్లో లేదు గనుక. తండ్రి యొక్కయు కుమారుని యొక్కయు పరిశుద్ధాత్మ యొక్కయు నామము ఏది? అని అడగగానే మీకు కలవరం ఎందుకు వస్తుందో తెలుసా? త్రిత్వము మీరు ఋజువు చేయలేరు గనుక. పస్కా, పెంతెకోస్తు, పర్ణశాలల పండుగలు అనగానే మీకు కలవరం ఎందుకొస్తుందో తెలుసా? పండుగలు లేవని మీరు దొంగబోధలు చేసారు/చేస్తున్నారు గనుక. యషువ మెస్సీయ అనగానే మీకు కలవరం ఎందుకు వస్తుందో తెలుసా? మీకు ఆది అపోస్తలులు ఉపయోగించిన నామము తెలియదు గనుక.1712 నుండి1953 లోపు తెలుగు బైబిలునే మీరు నమ్మారు గనుక. మీకు మొదటి శతాబ్ధపు బోధ తెలియదు గనుక. యషువ మెస్సీయ శుక్రవారమే చనిపోయాడా? ప్రతీ సం॥రము శుక్రవారమే ఎలా వస్తుంది? అని అడగగానే మీకు కలవరం వచ్చిపడుతుంది. ఎందుకు? బైబిలు తేది(నీసాను 14) చెపుతుంటే, మీరు వారమునకు ప్రాముఖ్యత ఇచ్చి అబద్ధపు బోధలతో ప్రజలను మభ్యపరిచారుగనుక. మీ గుడ్‌ఫ్రైడే, ఈస్టర్ సన్‌డే వాక్యమునకు వ్యతిరేకం గనుక. ఇలా ప్రతీ సిద్ధాంతములు తప్పుగా ప్రజలకు బోధించి, అపోస్తలులు బోధించనివాటిని ప్రజలకు నేర్పి ఆచారముతో విశ్వాసులను అంధులుగా చేసిన మీకు కలవరం ఎందుకు రాదు? ఈనాడు వాక్యం ద్వారా వారి కన్నులు తెరువబడుచున్నప్పుడు (లూకా 24:30, అ॥కార్య 24:18) మీకు కలవరం రాక ధైర్యం ఎలా వస్తుంది? అపోస్తలుల పునాదిమీద ఉన్నవారెవరూ కంగారుపడరు, కలవరపడరు. అట్టిపునాది పై మీ విశ్వాసమును కట్టుకొని స్థిరులై జీవించి పరలోక రాజ్యమునకు వారసులుకండి.

Printed, Published and Owned by Isaac. E. Kusuma and Printed at Ratna Offset, Malikipuram -533 253. E.G. Dt. and Publsihed at Malikipuram Editor Isaac E. Kusuma. All rights reserved